నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 12, మార్చి 2025 పేజీలు: 04



మిగతా 2లో..

## ఎస్ ఎల్ బి సి సొరంగంలో రోబో టెక్నాలజీతో సహాయక చర్యలు

- ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు



## మహిళా సాధికారతతోనే.. దేశ పురోగతి

- వేట పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు
- పౌండేషన్ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి ఘనంగా సన్మానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 11**

మహిళా సాధికారతతోనే దేశ పురోగతి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో వేట పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆధ్వర్యంలో అంతరాజతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హజరయ్యారు. పలు రంగాల్లో ప్రగతి సాధించిన మహిళలను వేట పౌండర్ జాన్సీరెడ్డితో కలసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడారు. మహిళలు శక్తి స్వరూపిణులని, అన్ని రంగాల్లోనూ మహిళలు విశేష ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు






2లో..

-పెబ్బేరు ఎస్సై ఆగడాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.
-పేద ప్రజల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.
-మార్నింగ్ వాక్ లో రాచాల యుగంధర్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు.

## బడుల అసంపూర్తి నిర్మాణాలు..

# పిల్లల చదువులకు ఇక్కట్లు..

2లో..

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గత ప్రభుత్వ హయంలో నిర్మించ తలపెట్టిన స్కూళ్ల భవన నిర్మాణాలు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని, దీంతో ఒకే గదిలో అన్ని క్లాసుల విద్యార్థులకు బోధన చేయడంతో వారి చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి భవనాలు పూర్తి చేయిస్తే విద్యార్థులకు చక్కని బోధన అందుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, పట్టణాల్లో సమస్యలను తెలుసుకొనేందుకు చేపట్టిన మార్నింగ్ వాక్ లో భాగంగా ఆయన మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 5, 6 వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా కిష్టారెడ్డిపేట స్కూలును పరిశీలించారు. ఒకే గదిలో 101 మందికి బోధిస్తుండటంపై





# పందుల దోపిడీ కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు

**-నలుగురు నిందితుల రిమాండ్.**

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఆత్మకూరు పట్టణంలో గత నెల దోపిడీకి గురైన పందుల దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరుకు చెందిన చెన్నయ్య అనే వ్యక్తి పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో షెడ్డు ఏర్పాటు చేసుకుని 73 పందులను పెంచుతున్నాడని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 16న బింగి దొడ్డి అంజి మహేష్ బాలరాజు అనే వ్యక్తులు రెక్కీ నిర్వహించి ఎరుకలి భీమన్న సుంకన్నలకు సమాచారం అందించారని తెలిపారు. కావేనెల 17న ఎరుకలి సిద్ధప్ప తన బొలెరో వాహనం తెచ్చి ఎరుకలి అంజి ఎరుకలి నాగరాజు ఎరుకల భీమన్న నాగరాజు సుంకన్న మహేష్ అంజిలు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పందులను బొలెరో వాహనంలో



ఎక్కించి తరలిస్తుండగా చెన్నయ్య మేల్కొని గట్టిగా కేకలు వేయడంతో గాజు సీసాలు విసిరి తీవ్ర గాయాల పాలు చేశారని తెలిపారు. చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులను మంగళవారం మస్తీపూర్ స్టేజి దగ్గర అదుపులోకి తీసుకుని ఒక బొలెరో వాహనం, 90 వేల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితులు కొందరు పరారీలో ఉండగా మరికొందరు వివిధ ప్రాంతాల్లో గతంలో దొంగతనాలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాయుధ బలగాల అదనపు ఎస్పి వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి




ఉమామహేశ్వర రావు, ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్ అమరచింత ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్ యువకుడు మృతి

**మృతుడికి భార్య,45 రోజుల బాబు**

**పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

తిరుమలాయపాలెం, నేటి ఫోకస్ న్యూస్, మార్చి 11:

ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటన తిరుమలాయపాలెం మండలం ఏనేకుంట తండా గ్రామ శివారు లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పనిమీద బైక్‌పై బయటకు వెళ్లిన తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండాకు చెందిన సోములు నాయక్ (30) మృతుడికి భార్య, 45 రోజుల బాబు ఉన్నారు,తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండా చెందిన కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చి ఢీకొట్టిండం తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తిరుమలాయపాలెం రెండవ ఎస్సై రామలింగారెడ్డి వెల్లడించారు.



# గిరిజన సంక్షేమ శాఖ వాటర్ స్పోర్ట్స్ స్కూల్ లో ఆరవ తరగతికి జిల్లాస్థాయి ఎంపిక

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 11

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాటర్ స్పోర్ట్ క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికను మంగళవారం రోజున నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం ఫిరంగి ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా డిప్యూటీఈవో శంకర్ నాయక్,ఏ సి ఎమ్ ఓ తిరుపతయ్య, క్రీడా అధికారి భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో బాణాల యందు నిర్వహించడం జరిగినది ఎందుకుగాను మొత్తం 90 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి పదిమంది బాలికలను పదిమంది బాలురులను ఎంపిక చేయడం జరిగినది ఎంపికైన విద్యార్థులు మార్చి 20 21 తేదీల్లో హైదరాబాద్లోని జింఖానా స్టేడియంలో రాష్ట్ర స్థాయి సెలక్షన్ కు పాల్గొననున్నారు రాష్ట్రస్థాయిలో సెలక్షన్ అయిన విద్యార్థులు వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో ఆరవ తరగతి చదవనున్నారు. ఈ ఎంపికలో క్రీడాకారులు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్టులు నిర్వహించడం జరిగింది అవి బరువు,ఎత్తు,ఫ్లేరన్, షటిల్ రన్, ఫ్లెక్సిబిలిటీ, మెడిసిన్ బాల్,స్టాండింగ్ బ్రాండ్ జంప్, వర్టికల్ జంప్ మరియు 800 మీటర్ల పరుగు పందాలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బాలబాలికలకు సెలక్షన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ బయన్న రాము, వ్యాయామ ఉపాధ్యాయుల నరేష్ సుధీర్ అంజయ్య ఆంజనేయులు నాగజ్యోతి జానకమ్మ వనిత రేణుక రాజు అంజమ్మ మరియు డైలీ వేజ్ వర్కర్స్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముఖా ముఖి కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బంగ్లా భారతి, నిర్మల జగ్గారెడ్డి




ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) సంగారెడ్డి జిల్లా మార్చి 11

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్,తో విద్యార్థులు ముఖాముఖి కార్యక్రమాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జనరేషన్ జెడ్ అనగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ సోషల్ మీడియా, వంటి సాంకేతిక పరిజ్ఞానం తెలిసి,సామాజిక స్పృహ కలిగిన ,తెలివైన యువత తో కూడిన ఈ జనరేషన్ జెడ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ వివిధ ప్రశ్నలు అనగా బాల్యం నుండి రాజకీయ జీవితం, వారి వైవాహిక జీవితం, మొదలగు ప్రశ్నలు వారిని అడగటం చాలా ఓపికగా విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి మాట్లాడుతూ ఇంగ్లీషు తెలుగు సబ్జెక్టుల లో ఇంటర్వ్యూ స్కిల్స్ ఎట్లా పెంపొందించుకోవాలి అనేదానిపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం, ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఎట్లా అడగాలి అనే స్కిల్ పై వివిధ రకాలుగా తర్ఫేది ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చివరగా నిర్మల జగ్గారెడ్డి తమ ఇంటర్వ్యూ స్కిల్ ద్వారా అనేక అనేక ప్రశ్నలు అడగడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ జి రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, సదాశివపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుమార్ , వైస్ చైర్మన్ కంది కృష్ణ టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఎక్స్ చైర్మన్ కౌన్సిలర్ జి రవి విశ్వనాథం సుభాష్ నాగరాజు మొదలుగా వారు పాల్గొన్నారు కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు మురళీకృష్ణ శకుంతల సర్వయ్య విద్యార్థి విద్యను పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# గ్రూప్-1 లో మెరిసిన విద్యా కుసుమం

**-డిప్యూటీ కలెక్టర్ లేదా డీఎస్పీ పోస్ట్ దక్కే ఛాన్స్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన మండ్ల పవన్ కుమార్ అనే విద్యా కుసుమం సోమవారం టిఎస్పిఎస్సి వెల్లడించిన గ్రూప్ -1 పరీక్ష ఫలితాలలో 510 మార్కులు సాధించి డిప్యూటీ కలెక్టర్ లేదా డీఎస్పీ పోస్టుకు ఎంపికయ్యాడని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కుమార్ తల్లి గృహిణి కాగా తండ్రి వెంకటస్వామి కొత్తకోట పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ రైటర్ గా కొనసాగుతున్నారు. కాగా వెంకటస్వామి కుటుంబం కొత్తకోటలో స్థిరపడగా పవన్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం కొత్తకోటలో కొనసాగింది. ఈ క్రమంలో ఉన్నత విద్యను అభ్యసించి ఏదైనా ఉన్నత ఉద్యోగం సాధించాలనే తపనతో పవన్ కుమార్ చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టిఎస్పిఎస్సి గ్రూప్ 1 పరీక్షలో మంచి మార్కులు సాధించాడు. పవన్ కుమార్ కు డిప్యూటీ కలెక్టర్ లేదా డీఎస్పీ పోస్టు వచ్చే అవకాశం ఉందని విద్యావేత్తలు పేర్కొంటుండడంతో కొత్తకోటలో, వడ్డేవాటలో వారి బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. తనయుడు డి.ఎస్.పి అయితే తండ్రి సెల్యూట్ కొట్టక తప్పదని పవన్ కుమార్ తండ్రి వెంకటస్వామిపై కొత్తకోటలో ఆయన మిత్రులు సరదాగా సెటైర్లు వేస్తున్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత





## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మానవ హక్కుల పరిరక్షణ అంటే ప్రజలకు రాజ్యంగం, చట్టం ద్వారా కల్పించిన హక్కులను కాపాడటం అనీ,మానవ హక్కులు అనేవి జాతి, లింగం, మతం, భాష జాతీయత వంటి వాటితో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికి జన్మత సంక్రమించే హక్కులుగా భావించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో మానవ హక్కుల పరిరక్షణ, బాధ్యతల గురించి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

మానవ హక్కుల పరిరక్షణకు చట్టాలు రూపొందించడం జరిగిందని, మానవ హక్కుల పరిరక్షణ బిల్లు 2019లో ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలుపారు.భానిసత్వం, హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్యహక్కులు, సమానత్వం న్యాయంకోసం పోరాటం చేయడమే మానవ

హక్కుల పరిరక్షణగా భావించాలని ఆయన తెలియజేసారు.నేడు విద్యాలయాలు అంటే చదవడం రాయడం నేర్పే స్థలంగా అనుకుం టున్నాం.సమగ్ర అనుభవానికి సంబంధించిన విషయాలను నైపుణ్యాలను నేర్పేదే విద్యాలయాలుగా భావించాలని విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజ పరిణామాలను గ్రహించాలని మానవ హక్కులను బాధ్యతలను తెలుసుకొవాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఇంచార్జ్ కొమ్ము అగిరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్

మె%శీ%బర్ పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు సి. విశ్వ%శీ% బాబు, ఉపాధ్యక్షుడు జి.ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్ల శైలన్ కుమార్, ప్రెస్ సెక్రటరీ జి.శివకుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొట్రా బాలు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, ఆర్డీఎస్ ఎన్జీవో నిర్వాహకులు చిన్నమ్మ తామస్, సఖి కేంద్ర నిర్వాహకులు కవిత, జిల్లా జెండర్ స్పెషలిస్టులు శ్రీ వాణి, సలోమి , చిత్రకారుడు జి.టి.కృష్ణ మరియు విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితురాలికి రెడ్ క్రాస్ అండ

### -50 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న ఎస్ఐ యుగంధర్ రెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన నక్క అంజమ్మకు చెందిన పూరి గుడిసె మూడు రోజుల క్రితం అగ్నికి ఆహుతైంది. రెక్కాడితే గాని డొక్కాడని ఆమె మేకలు తెచ్చుకునేందుకు రెండు లక్షలు ఇంట్లో పెట్టుకోగా ప్రమాదవశాత్తు నగదు తో పాటు తిండి గింజలు కాలిపోవడంతో నిరాశ్రయురాలయింది. బాధితురాలిని ఆదుకోవాలని గ్రామానికి చెందిన కొందరు మానవతావాదులు సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ సొసైటీ తరపున మంగళవారం ఐదువేల నగదు తో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని చూసి చలించిపోయారు. వెంటనే తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం బస్తాను అందజేసి మానవత్వం చాటుకున్నారు. రెడ్ క్రాస్ తరపున తహసిల్దార్ సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, రెడ్ క్రాస్ మెంబర్ అహ్మద్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, గ్రామస్తులు రాజా మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం భూమిలో సారాన్ని పెంచుదాం

## – జిల్లా వ్యవసాధికారి చంద్రశేఖర్

**అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 11**

జిలాల్లో సేంద్రియా వ్యవసాయ సాగును ప్రోత్సహించి భూమిలో సారాన్ని పెంచుదామని రైతులకు జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోసేవా విభాగం అచ్చంపేట ఖండ, గ్రామభారతి సంయుక్తంగా నిర్వహించిన గోఆధారిత వ్యవసాయం పై మండలంలోని సింగారం గ్రామం బొడ్డుపల్లి కృష్ణయ్య వ్యవసాయ క్షేత్రంలో రైతులకు శిక్షణ శిభిరాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు పంటలకు కావాల్సిన మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగుల మందులను వాడటం తో పంటల దిగుబడి పెరిగిన భూసారం నశించి భూమి విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా రైతు డబ్బులను ఖర్చుపెట్టి అధిక సాంద్రత గల మందులను వాడి భూమిలోని సారాన్ని సహజగుణాన్ని నశింపచేస్తున్నారని అన్నారు. నీటి యాజమాన్య పద్ధతులను అవలంభించ ఎక్కువ, తక్కువ నీటిని పంటకు అందిస్తే పంట దిగుబడి తగ్గుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాబోవు కాలంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత కల్గిస్తుందని జిల్లా 15 క్లస్టర్లను ఎంపిక చేసి నమూనా ఆర్గనిక్ వ్యవసాయ క్షేత్రాలను



ఏర్పాటు చేయుటకు ప్రణాళికలను రూపొందిస్తుందని అన్నారు. జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, వర్ష మోటర్స్ చైర్మెన్ చందంపేట మండలం పోలేపల్లి గ్రామ కుంకుడు కాయ రైతు లోకసాని పద్మారెడ్డి హాజరై మాట్లాడుతూ జీవామృతం ద్వారా పండ్ల తోటలు, వ్యవసాయ క్షేత్రాలను లాభసాటిగా మార్చుకోవచ్చునని తాను అనుభవ పూర్వకంగా నిరుపించానని అన్నారు. కుంకుడుకాయలు, మునగా, బత్తాయి, సపోట వంటి 250 రకాల పండ్ల ను తన వ్యవసాయ క్షేత్రం లో పండిస్తున్నాట్లు ఎటువంటి రసాయనాలు వాడకుండా 150 ఆవుల పేడతోనే రసాయనాలు తయారు చేస్తారు.మునగా, బత్తాయి, సపోట వంటి 250 రకాల పండ్ల ను తన వ్యవసాయ క్షేత్రం లో పండిస్తున్నాట్లు ఎటువంటి రసాయనాలు వాడకుండా 150 ఆవుల పేడ, మూత్రం ద్వారా సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తు కుంకుడు కాయల ఆధారిత పరిశ్రమ స్థాపించి 25 రకాల ఉత్పతులను ఆర్గానిక్ ప్రొడక్ట్ ప్రజలకు అందిస్తున్నామని స్వచ్ఛ సేంద్రియం సహజ పంటలను తాను ప్రోత్సహించనున్నాట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ సహాయ సంచాలకులు ఆకెళ్ల వాసు మాట్లాడుతూ క్రిమి సంహారక మందుల వల్ల భూసారం నశించి భూమి సహజ సిద్ధతను కోల్పోయి విసతుల్యంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను నమూనాగా ప్రదర్శనగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోఆధారిత వ్యసాయం పై జిల్లాల్లో మరింత రైతులకు అవగహాన కల్పించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయిస్తామని నిర్వహాకులు మధుసూధన్రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, అశోక్రెడ్డి, ఉర్మికమ్మ, సత్యాలు, యాదవరెడ్డి. బొడ్డుపల్లి కృష్ణయ్యలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ రైతులు పురుషోతం, నారాయణ,శ్యాంసుందర్, శేఖర్, రమేష్, సురేష్ బాబు, శరత్ బాబు, వెంకటేస్. సత్యమయ్య లతో పాటు మ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున్న రైతులు హాజరైన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర లో 15వ వరకు సాధించిన మద్దెల శైలజ

## – అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 11**



తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసిన గ్రూప్ టూ పరీక్ష ఫలితాల యందు 370 మార్కులు సాధించి రాష్ట్రంలోని 15 వ ర్యాంకు సాధించిన అచ్చంపేట మండల మాజీ ఎంపీపీ మధ్యల రామనాథం కుమార్తె మధ్యల శైలజ అదేవిధంగా జోగులాంబ జోనందు మొదటి ర్యాంకు సాధించడం అత్యుత్తమైన నిలవడం గర్వకారణం అని అచ్చంపేట పట్టణంలోని ప్రముఖులు మరియు రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలిపి సన్మానం చేయడం జరిగినది.